క్లుప్తంగా

నేడు రెండు గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష

యలమంచిలి: మండలంలోని నారినమెరకలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాతూరి బుచ్చిరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు ఈ కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ప్రారంభిస్తారని పేర్కొన్నారు. శిబిరంలో అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహిస్తారని, ప్రజలు శిబిరాలను వినియోగించుకోవాలని కోరారు.

ఉల్లంపర్రులో

పాలకొల్లు అర్బన్: మండలంలోని ఉల్లంపర్రు గ్రామ సచివాలయ ఆవరణలో శనివారం మధ్యాహ్నం 12గంటలకు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సంగాని వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు శిబిరాన్ని సందర్శిస్తారన్నారు.

మాజీ ఎంపీటీసీ సభ్యుడు అప్పలస్వామి మృతి


అప్పలస్వామి (93)

పోడూరు: మండలంలోని వేడంగి గ్రామానికి చెందిన రిటైర్డు ఉపాధ్యాయుడు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు బెల్లాల అప్పలస్వామి (93) శుక్రవారం వయోభారంతో మృతి చెందారు. ఆయనకు భార్య, కుమార్తె, ఇరువురు కుమారులు ఉన్నారు. అప్పలస్వామి మృతి వార్త తెలిసిన వెంటనే వివిధ పార్టీలకు చెందిన నాయకులు, గ్రామ ప్రముఖులు, స్థానిక ఉపాధ్యాయులు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

ఆర్బీకేల్లో ఈ-క్రాప్ నమోదు జాబితాలు


శిరగాలపల్లిలో రైతుల జాబితాను ప్రదర్శిస్తున్న ఏఓ చిండులూరి దేవి

యలమంచిలి: ఈ-పంటలో నమోదు చేసిన రైతుల వివరాలను సామాజిక తనిఖీ నిమిత్తం మండలంలోని 23 రైతు భరోసా కేంద్రాల వద్ద నోటీసు బోర్డులో ఉంచినట్లు మండల వ్యవసాయాధికారి చిండులూరి దేవి తెలిపారు. నమోదైన వివరాలలో రైతు పేరు, పంట విస్తీర్ణం, సర్వే నెంబరు, పంట రకం సరిచూసుకోవాలని ఆమె కోరారు. ఈ-పంటలో నమోదు చేసి ప్రదర్శించిన జాబితాలో ఎలాంటి తప్పులు ఉన్న ఈ నెల 29 లోపు సంబంధిత ఆర్బీకే ఇన్చార్జికి తెలియజేసి సరి చేయించుకోవాలని ఆమె కోరారు.

పెనుగొండలో..

పెనుగొండ: ఆర్బీకే కేంద్రాల్లో ప్రదర్శించిన ఈ క్రాప్ ముసాయిదాను ప్రతీ రైతూపరిశీలించుకోవాలని వ్యవసాయాధికారి పి స్పందన తెలిపారు. శుక్రవారం వడలిలోని రైతు భరోసా కేంద్రంలో ఈ క్రాప్ ముసాయిదా లిస్టను ప్రదర్శించారు. ఈ నెల 29 వరకూ సామాజిక తనిఖీ నిమిత్తం ఖరీఫ్ సీజన్-2023కు గాను ఈ క్రాప్ ముసాయిదా ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కాసాని విజయలక్ష్మీ పెద్దిరాజు, ఎంపీటీసీ రెడ్డి గణేశ్వరరావు, వ్యవసాయ సహాయకులు వై వర్మ, ఎస్ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

సామాజిక సంబరం

- సామాజిక సాధికార యాత్ర సూపర్ సక్సెస్
- వైఎస్సార్ సీపీ శ్రేణుల్లో జోష్


బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు


సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫొటోతో యాత్రలో పాల్గొన్న అభిమాని

నరసాపురం రూరల్: రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వ పాలనలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు జరిగిన సామాజిక సాధికారతను వివరించేందుకు నరసాపురం నియోజకవర్గంలో చేపట్టిన బస్సు యాత్ర విజయవంతమైంది. రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు ఆధ్వర్యంలో శుక్రవారం మొగల్తూరులో ప్రారంభమైన కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి భారీగా ఆయా వర్గాలకు చెందిన పార్టీ శ్రేణులు తరలి వచ్చారు. మంత్రులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, కారుమూరి నాగేశ్వరరావు, సిదిరి అప్పలరాజు, పినిపే విశ్వరూప్, శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, మాజీ మంత్రి పేర్ని నాని, ఎమ్మెల్సీలు వంకా రవీంద్రనాథ్, కవురు శ్రీనివాస్, పోతుల సునీత, ఎంపీలు పి.మిథున్‌రెడ్డి, మోపిదేవి వెంకటరమణ, మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి వెంకటరమణ, ఉండి, పాలకొల్లు ఇన్చార్జిలు పీవీఎల్ నర్సింహరాజు, గుడాల గోపి, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న, గుణ్ణం నాగబాబు, గుబ్బల తమ్మయ్య తదితరులు హాజరయ్యారు. ముందుగా మొగల్తూరులోని లక్ష్మీ వెంకటేశ్వర కల్యాణ మండపంలో పాత్రికేయ సమావేశం ముగించుకుని 3 గంటలకు బస్సు యాత్ర ప్రారంభమైంది. మొగల్తూరులోని పాతకాలువ సెంటర్లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మంత్రులు బస్సు నుంచి దారి పొడవునా వైఎస్సార్ సీపీ శ్రేణులు, ఆయా గ్రామాల ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. పార్టీ శ్రేణుల్లో ఈ బస్సు యాత్ర నూతనోత్తేజాన్ని నింపింది. సభకు నరసాపురం, మొగల్తూరు మండలాల నుంచి వేలాదిమంది ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీ ప్రజలు తరలివచ్చారు. డప్పు కళాకారులు, కేరళ సాంప్రదాయ డప్పు కళాకారుల నృత్యాలు, బాణసంచా కాల్పులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మొగల్తూరు మండలంలోని పులపర్తివారితోట, రామన్నపాలెం, జెట్టిపాలెం, ఎల్బీచర్ల, లక్ష్మణేశ్వరం తదితర గ్రామాల మీదుగా బస్సు యాత్ర నరసాపురం పట్టణంలో పీచుపాలెం ప్రాంతానికి చేరుకునేసరికి భారీ గజమాలను క్రేన్ సాయంతో బస్సుయాత్రలో పాల్గొనే నాయకులకు వేసి అపురూప స్వాగతం పలికారు.

గ్రామాల నుంచి ర్యాలీలు

పట్టణంలో జరిగే సామాజిక సాధికార బస్సుయాత్ర సభకు మొగల్తూరు, నరసాపురం మండలాల నుంచి అభిమానులు భారీగా తరలి వెళ్లారు. యాత్రకు సిద్ధమైన ఆటోలు, వివిధ వాహనాలు, బైక్‌లపై వైఎస్సార్ సీపీ జెండాలతో ఉప్పొంగిన ఉత్సాహంతో తరలి వచ్చారు. మండల కన్వీనర్లు, వివిధ హోదాల్లోని నాయకులు, గృహసారథులు, పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు సదస్సుకు తరలి రావాలంటూ ప్రజలను చైతన్య పరిచి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో బొక్కా రాదాకృష్ణ, తిరుమాని బాపూజీ, ఉంగరాల రమేష్, మైలాబత్తుల శ్రీను, కడలి రాంబాబు, గుబ్బల మోహనరావు, తిరుమాని కృష్ణంరాజు, తిరుమాని నాగరాజు, చినమిల్లి చందు, అంద్రాజు చల్లారావు, వెన్నా మురళీ, కంకటాల పెద్దిరాజు, చాగంటి సత్యానారాయణ, కావలి నాని, పప్పుల రామారావు, భూసారపు జయ, చదలవాడ మెర్లిన్, చిట్టూరి కృష్ణ, కేసరి గంగరాజు, భరత్, బొడ్డు ఆశిష్, గుబ్బల కైలాష్ తదితరులు పాల్గొన్నారు.


యాత్ర బస్సులో ఉన్న మంత్రులు కారుమూరి నాగేశ్వరరావు, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, సిదిరి అప్పలరాజు, ఎంపీ మోపిదేవి వెంకటరమణ


ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి వేణుగోపాలకృష్ణ, చిత్రంలో చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు


యాత్రలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన కేరళ డప్పు వాయిద్యాలు

రహదారులను వేగంగా నిర్మించాలి


వల్లూరు ప్రజలతో మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: నియోజకవర్గంలో చేపట్టిన రహదారుల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలని మాజీమంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. శుక్రవారం తూర్పుపాలెంలో రహదారుల నిర్మాణంపై అధికారులతో మాట్లాడారు. వల్లూరులోనూ రహదారుల నిర్మాణాలు చేపట్టాలని గ్రామస్తులు మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు ను కలిసి విన్నవించుకొన్నారు. గడపగడపకూ మన ప్రభుత్వంలో రహదారుల సమస్యలు గుర్తించి ఆయా కాలనీల్లో రహదారుల నిర్మాణాలకు గడపగడపకూ మన ప్రభుత్వం నిధులు వినియోగించామన్నారు. వీటితో ఇప్పటికే పలు ప్రాంతాల్లో నిర్మాణాలు పూర్తి చేశారన్నారు. కొన్ని పురోగతి దశలో ఉన్నాయన్నారు. మిగిలిన వాటిని త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని సూచించారు. వల్లూరు రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు చేశామని త్వరలోనే పనులు చేపడతారని వివరించారు. కార్యక్రమంలో పోడూరు, పెనుమంట్ర జెడ్పీటీసీ సభ్యులులు గుంటూరి పెద్దిరాజు, కర్రి గౌరి సుభాషిణి, ఎంపీటీసీ సభ్యురాలు మేడపాటి అనురాధ, ఆచంట, తూర్పుపాలెం సర్పంచ్‌లు కోట సరోజనీ వెంకటేశ్వరరావు, గుబ్బల ఉషారాణి వీరబ్రహ్మం, ఏపీ సీడ్స్ కార్పొరేషన్ డైరెక్టరు పోతుమూడి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్, డ్రైవింగ్‌లో ఉచిత శిక్షణ

పాలకొల్లు అర్బన్: మండలంలోని శివదేవునిచిక్కాల శ్రీ రాఘవేంద్ర ఛారిటబుల్ ట్రస్ట్, ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు కంప్యూటర్, డ్రైవింగ్‌లలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు నిమ్మల అనంతరామారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డ్రైవింగ్ నేర్చుకున్న వ్యక్తులకు రవాణాశాఖ ద్వారా ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ సంస్థ తరపున ఇప్పించనున్నట్లు తెలిపారు. ఇంటర్ పాసై, 18 ఏళ్లు నిండిన యువకులు కంప్యూటర్ శిక్షణ పొందడానికి అలాగే 20 సంవత్సరాలు నిండిన, 10వ తరగతి ఉత్తీర్ణులైన వారు డ్రైవింగ్ శిక్షణ పొందడానికి అర్హులని పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం 74160 99599 నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

ఆరోగ్య సురక్ష శిబిరాలను వినియోగించుకోవాలి


నరసాపురం రూరల్: యర్రంశెట్టివారిపాలెంలో మాట్లాడుతున్న చీఫ్ విప్ ప్రసాదరాజు


పోడూరు: వేడంగిలో ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభిస్తున్న గుడాల శ్రీహరిగోపాలరావు


పెనుగొండ: తామరాడలో ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

నరసాపురం రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల్లో వైద్యులు అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు కోరారు. నరసాపురం మండలం యర్రంశెట్టివారిపాలెం గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ పేదవాడికి మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. అనంతరం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యూట్రీషన్ స్టాళ్లను ప్రసాదరాజు పరిశీలించారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు బొక్కా రాధాకృష్ణ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్‌నాయుడు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు దొంగ మురళీకృష్ణ, యర్రంశెట్టి బాబులు, పితాని సత్యనారాయణ, గుబ్బల వెంకటేశ్వరరావు, గుబ్బల రామారావు, తెలగంశెట్టి వాసు, పితాని సత్యనారాయణ, గుబ్బల సుందరయ్య, గుబ్బల సత్యనారాయణ పాల్గొన్నారు.

పేదలందరికీ సంపూర్ణ ఆరోగ్యం

పోడూరు: పేదలందరూ సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలనే లక్ష్యంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రతీ గ్రామంలోనూ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) చెప్పారు. పోడూరు మండలం వేడంగి జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. శిబిరంలో రోగులకు అందుతున్న సేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చెల్లబోయిన పద్మశారద, ఎంపీపీ సబ్బితి సుమంగళి, పార్టీ మండల కన్వీనర్ కలిదిండి గణపతిరాజు, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు, జిల్లా కార్యదర్శి కొండేటి రవి, జేసీఎస్ కన్వీనర్ బళ్ల రాజశేఖర్, గ్రామ పార్టీ నాయకులు ఇళ్ల నాగార్జున, పెందుర్తి చరణ్‌కుమార్, సొసైటీ త్రిసభ్య కమిటీ అధ్యక్షురాలు పేడ్ జోగేశ్వరి, పేడ్ ఆంజనేయులు, ఉపసర్పంచ్ వీరగుమ్మాల వెంకట కృష్ణ (బుజ్జి) తదితరులు పాల్గొన్నారు.

పూలపల్లిలో..

పాలకొల్లు అర్బన్: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంతో జీవించాలనే లక్ష్యంతో వాడవాడలా ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) చెప్పారు. పాలకొల్లు మండలం పూలపల్లి సచివాలయ ఆవరణలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన సందర్శించి రోగులకు ఉచితంగా మందులు అందజేశారు. అలాగే రోగులకు అందుతున్న వైద్య సేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. సురక్షా శిబిరం వద్ద అంగన్‌వాడీ టీచర్లు ఏర్పాటు చేసిన పౌష్టికాహార శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ గొల్ల రజనీను సత్కరించారు. రజనీ ఉపాధ్యాయ దినోత్సవం రోజున అవార్డును అందుకుందని, ఆమె ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం గోపి మాట్లాడుతూ పూలపల్లి వైఎస్సార్ జంక్షన్ నుంచి రైల్వే గేటు వరకు 33 అడుగుల సీసీ రోడ్డు రూ.8కోట్లుతో నిర్మించనున్నట్లు వెల్లడించారు. అలాగే పూలపల్లి కాలనీకి రూ.16లక్షలతో విద్యుత్ సౌకర్యం కల్పించడానికి మండల పరిషత్, గ్రామ పంచాయతీ నుంచి నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. అలాగే గ్రామంలో డ్రెయినేజీ సమస్య పరిష్కరించడానికి త్వరలో చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే డ్వాక్రా మహిళల సమావేశాలు నిర్వహణ కోసం ప్రస్తుతం ఖాళీగా ఉంటున్న పాలకేంద్రం భవనంలో నిర్వహించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో టీటీడీ బోర్డు మెంబర్ మేకా శేషుబాబు, వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కుంచిలపల్లి వినిస్టన్ బాబు, మండల సచివాలయ కన్వీనర్ పార్శి వెంకటరత్నం, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు, పార్టీ నాయకులు గుమ్మాపు సూర్యవరప్రసాద్, గ్రామ పార్టీ నాయకులు దొమ్మేటి శ్రీనివాసరావు, కడలి శివకుమారి, పితాని మురళి, గంటా వెంకన్న, చిన్ని పీటర్‌సన్, ఉనికెల పెద్దిరాజు పాల్గొన్నారు.

ప్రజల చెంతకే వైద్యం

పెనుగొండ: ప్రతి పేదవాడికి ప్రభుత్వ వైద్యం ఇంటి చెంతకే చేర్చాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చారని పెనుగొండ మండల వైస్ ఎంపీపీ తోలేటి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం తామరాడలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్షలో పాల్గొన్నారు. వైద్య రంగంలో మార్పులు తీసుకు వచ్చి పేదలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ మాకినీడి కోట సత్యనారాయణ, ఏఎంసీ డైరక్టరు కుసుమే రాంబాబు, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దంపనబోయిన బాబూరావు, మామిడిశెట్టి రాంబాబు, కానూరి ఆసి బాబు, కడిమి అప్పారావు పాల్గొన్నారు.

నవ దేవాలయాల సందర్శన పాదయాత్ర


పెనుమంట్రలో పాదయాత్రను ప్రారంభిస్తున్న ఎంపీపీ కె.వెంకట నారాయణరెడ్డి

పెనుమంట్ర: పెనుమంట్ర హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నవ దేవాలయాల సందర్శన పాదయాత్రలో భాగంగా మొదటి పాదయాత్రను శుక్రవారం ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి ప్రారంభించారు. హిందూ ధర్మ పరిరక్షణార్థ హిందూ దేవాలయాల సందర్శనపాదయాత్రలను హిందూ ధర్మ పరిరక్షణ సంస్థ ఆధ్వర్యంలో పెనుమంట్ర వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తేతలి సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే మొదటి పాదయాత్రను పెనుమంట్రలోని శ్రీకనకదుర్గమ్మ ఆలయం నుంచి ఇరగవరం మండలం రేలంగి మెంటాలమ్మ అమ్మవారి ఆలయం వరకు 16 కిలోమీటర్లమేర పాదయాత్రనిర్వహించారు. పాదయాత్రలో మండల పరిషత్ అధ్యక్షులు కర్రి వెంకటనారాయణరెడ్డితో పాటు వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి,. ఎంపీటీసీ సభ్యురాలు చింతపల్లి మంగాదేవి, ట్రస్టుబోర్డు చైర్మన్ తమనంపూడి సాయినారాయణరెడ్డి, వైఎస్సార్ సీపీ యూత్ నాయకులు కొవ్వూరి మోహన్ రెడ్డి, నల్లమిల్లి రామిరెడ్డి, జంపన శ్రీనివాసరాజు, తేతలి ప్రసాద్‌రెడ్డి, హిందూ ధర్మప్రచార పరిషత్ జిల్లా కార్యదర్శి నరశింహరావుతో పాటు 150 మందికి పైగా హిందూ ధర్మపరిరక్షణ సమితి వలంటీర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణ కోసం 9 వారాల పాటు 9 దేవాలయాలను పాదయాత్ర ద్వారా సందర్శించి దర్శించాలని నిర్ణయించుకున్నామన్నారు. జిల్లాలో వివిధ దేవాయాలను ఏడు వారాల పాటు సందర్శించి 9వ వారంలో పెనుమంట్ర నుంచి ద్వారకాతిరుమల వరకు పాదయాత్ర చేస్తామని తెలిపారు.

అమ్మవార్ల ఆలయాల వద్ద అన్నసమారాధన

పెనుగొండ: మండలంలోని ఘటాల దిబ్బలో శుక్రవారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. దేవి శరన్నవరాత్రులు ముగియడంతో శెట్టి బలిజ సంఘం, జై భవానీ యూత్‌ల ఆధ్వర్యంలో సుమారు 5000 మందికి అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఇలపర్రులో దసరా ఉత్సవాలు ముగింపు సందర్భంగా జై భవానీ యూత్ ఆధ్వర్యంలో అన్నసమారాధన నిర్వహించారు.

పాలకొల్లులో..

పాలకొల్లు అర్బన్: పాలకొల్లు – మార్టేరు రోడ్డులో ఉల్లంపర్రు బస్టాండ్ సమీపంలో వేంచేసియున్న శ్రీకనకదుర్గమ్మ ఆలయం వద్ద శుక్రవారం శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఉల్లంపర్రు, బ్రాడీపేట, నాగరాజుపేట, జిన్నూరు తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి అమ్మవారి ప్రసాదాలను స్వీకరించారు.

ధాన్యం కొనుగోలు సిబ్బందికి శిక్షణ


పాలకొల్లు ఎంపీడీఓ కార్యాలయం వద్ద శిక్షణ ఇస్తున్న దృశ్యం

పాలకొల్లు అర్బన్: రైతులకు, మిల్లర్లకు ఏ విధమైన అనుమానాలు, సమస్యలు తలెత్తినా వాటిని నివృత్తి చేసుకోవడానికి మూడో పార్టీగా మండల వ్యవసాయాధికారి, తహసీల్దార్ కార్యాలయాల వద్ద తేమశాతం మెషీన్లు అందుబాటులో ఉంచుతున్నట్లు సివిల్ సప్లయ్ కార్పొరేషన్ జిల్లా మేనేజరు టి.శివరామకృష్ణ ప్రసాద్ చెప్పారు. పాలకొల్లు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ధాన్యం కొనుగోలు సిబ్బందికి నిర్వహించిన ప్రత్యేక శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు. జిల్లాలో అన్ని తహసీల్దార్, ఏవో కార్యాలయాల్లో అందుబాటులో ఉంచడానికి పంజాబ్ నుంచి 40 తేమశాతం మెషీన్లు కొనుగోలు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఏడీఏ అద్దాల పార్వతి, మండల వ్యవసాయాధికారి ఎం సామ్యూల్ జాన్సన్, కోఆపరేటివ్ రిజిస్ట్రార్ పి విజయశ్రీ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎస్ శ్రీనివాసరావు, సీఎస్‌డీటీ ఐవీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలిలో..

యలమంచిలి: రైతుల పండించిన ధాన్యం కొనుగోలు ఎటువంటి ఆలస్యం జరగకుండా వెంటనే కొనుగోలు చేయాలని తహసీల్దార్ మాతా సునీల్‌కుమార్ కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ధాన్యం కొనుగోలు విధుల్లో భాగమైన విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్స్, టెక్నికల్ అసిస్టెంట్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్స్, కస్టోడియన్ ఆఫీసర్స్ (వీఆర్వోలు), సొసైటీ స్టాఫ్, రైస్ మిల్లర్స్‌తో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా మండలంలో ఏ గ్రామంలో పంట కోతకు వస్తుందో గమనించి ముందుగా ఆ గ్రామంలో ధాన్యం కొనుగోలు ప్రారంభించాలన్నారు. ఎంపీడీఓ చివటం త్రిశూలపాణి, సివిల్ సప్లయిస్ డీటీ మురళి, కోఆపరేటివ్ ఆఫీసర్ ఆనందరాజు పాల్గొన్నారు.